TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in





విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,

నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా

పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన

యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 11 శుక్రవారం 13 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in



## కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

- ఇద్దరి ఇంటి వద్దా భారీ బందోబస్తు ఏర్పాటు
- తన ఇంటికి వస్తానని రానందుకు గాంధీ విమర్శలు
- అనుచరులతో కలసి నేరుగా పాడి ఇంటికి గాంధీ
- ఇరువర్గాల మొహరింపుతో ఉద్రిక్తత

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే

మిగతా 2లో...

జర్నలిస్టుల సంక్షేమానికి

# కట్టుబడి ఉన్నాం

## - ఢిల్లీ జర్నలిస్టులతో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,సెప్టెంబర్12 : జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్

### - మరోమారు విమర్శలు గుప్పించిన కెటిఆర్



హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు : : అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. రుణమాఫీ కాలేదని కొందరు.. రైతు భరోసా అందక ఇంకొందరు అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారినా.. కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతును రాజు చేస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ అన్నదాతల ప్రాణాలను తీస్తుందంటూ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ బోగస్.. రైతు భరోసా కూడా బోగస్ అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా రుణమాఫీ కాకపోవడంతో మేడ్చల్‌లో

మిగతా 2లో...

## 17న ప్రజాపాలన దినోత్సవం

- పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సిఎం
- ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ విమోచన దినం.. సందర్భంగా

మిగతా 2లో...

## లెఫ్ట్ ఉద్యమంలో చెరగని ముద్ర

### విద్యార్థి దశ నుంచే రాజకీయల్లో కీలక పాత్ర



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు. 1974లో ఎస్ఎఫ్ఐ చేరారు. 1975లో సిపిఎం ప్రాథమిక సభ్యత్వంను తీసుకున్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 1985లో పన్నెండవ పార్టీ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పి సుందరయ్య, ఇఎంఎస్, బిటిఆర్, హరికిషన్ సింగ్ సూర్జిత్, బసవ పున్నయ్య మరియు జ్యోతిబసు వంటి సీనియర్ నాయకులతో కలిసి పనిచేశారు. 1992లో జరిగిన 14వ పార్టీ కాంగ్రెస్ సెషన్‌తో పొలిట్‌బ్యూరోకు

2లో

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు ఇచ్చేందుకు

# విజయవాడకు సినీ బృందం



విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు : కనివిని ఎరుగని వర్షం ప్రభావంతో భారీ వరదలతో ఏపీలో అనేక గ్రామాలు జలమయం అయ్యాయని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి సినీ బృందం చేరుకుంది. వరద బాధితుల కోసం ప్రకటించిన విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చేందుకు బాలయ్యతో పాటు జొన్నలగడ్డ సిద్ధు, విశ్వక్ సేనవిజయవాడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలయ్య మాట్లాడుతూ.. ప్రాంతాలు వేరైనా మనది తెలుగు భాష అని అన్నారు. ఒక ప్రాంతానికి ఆపద

మిగతా 2వ పేజీలో..



## ఏలేరు ఆధునికీకరణను జరగకపోవడం వల్లే ఇంతటి విపత్తు

కాకినాడ,తెలంగాణముచ్చట్లు :ఏలేరు వరదతో వందల ఎకరాల్లో నష్టం జరిగిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఏలేరు ఆధునికరణ జరగకపోవడం, పూడిక తియ్యకపోవడం వల్లే ఇంతటి విపత్తు ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి పంట వేసి నష్టపోయారన్నారు. ప్రతి ఎకరాకు 30వేల చొప్పున రైతు ఖర్చు పెట్టాడని తెలిపారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయంలో ఏలేరు ఆధునీకరణకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత

మిగతా 2లో...

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో

మిగతా 2లో...

## హైదరాబాద్ బ్రాండ్‌కు విఘాతం

- రేవంత్ తీరుతో నగరానికి చెడ్డ పేరు
- కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి దుర్మార్గపు చర్య
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్కసారిగా

2లో

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

### - ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది

### - ఘాటుగా విమర్శలు గుప్పించిన రాహుల్



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నా

2లో

# సంపాదకీయం

## వీళ్లు నీతులు మాట్లాడినప్పుడు నవ్వులే నవ్వులు!

నిజమో కాదో కానీ, శ్రీనాథుడికి ఆపాదించి చెబుతారీ కథ. ఒక రాజుని కలవడానికి వెళ్లినప్పుడు, అసూయపడిన ఆస్థానపండితులు అతన్ని దెబ్బతీయాలని ఒక సమస్య ఇచ్చి పద్యంలో పూరించమన్నారట. "అందఱు నందఱే మఱియు నందఱు నందఱె యంద ఱందఱే" అన్నది సమస్య, ఆ సభికుల మీదనే పద్యం చెప్పాలి. అప్పుడా కవిగారు "కొందఱు భైరవాశ్వములు, కొందఱు పార్థుని తేరి టెక్కెముల్, కొందఱు ప్రాక్కిటీశ్వరులు, కొందఱు కాలుని యెక్కిరింతలున్, కొందఱు కృష్ణ జన్మమునం గూసిన ధన్యులు నీ సదస్సులో నందరు నందరే మరియు..." అని పద్యం చెప్పారట. దానితో చిన్నబుచ్చాలనుకున్నవారే చిన్నబోయారట. ఇంతకీ, అందరూ అందరే అయిన ఆ సభికులను ఏమని వర్ణించాడు శ్రీనాథుడు? "కొందరు కుక్కలు, కొందరు కోతులు, కొందరు పందులు, కొందరు దున్నపోతులు, కొందరు గాడిదలు, ఎవరు మాత్రం తక్కువ? అందరూ అందరే, అందరందరే.." అని పద్యం కట్టాడు. కాకపోతే, ఆ జంతుజాలం పేర్లను పచ్చిగా కాకుండా, వాటి వాటి పౌరాణిక పాత్రలను, అందమైన మాటల పొట్లంలో చుట్టి చెప్పాడు. స్తుతినింద అన్నమాట. మంచి అయినా, చెడు అయినా, ఎక్కువా తక్కువా కాకుండా, గుంపులోని అందరికీబీ ఒకే రకమైన లక్షణాలుంటే అప్పుడు "అందరూ అందరే" అంటాం. మంచితనం కలిగిన అనేకమందిని ఒకేచోట చూడగలిగే అవకాశాలు అతి తక్కువ. ప్రస్తుత రాజకీయ రంగస్థలాన్ని చూసినప్పుడు మాత్రం, అందరూ అందరే అనిపిస్తే అందుకు బాధ్యత మనది కాదు. శ్రీనాథుడిలాగా కష్టపడి, మభ్యపెట్టే అవసరం కూడా లేదు. అట్లాగని, నేరుగా పోలిస్తే, భైరవుడి గుర్రాలకు, యమధర్మరాజు వాహనాలకు మనోభావాలు దెబ్బతింటాయి. చిట్టచివరకు పిల్లి మెడలో న్యాయరంగం గంట కట్టింది. పిల్లి ఎవరు అన్న విచికిత్స మంచిది కాదు కానీ, ఫిరాయింపుల చెలామణీకి, అధికార పార్టీలకు అందుతున్న సహకారానికి ఇప్పుడు ఇబ్బంది ఏర్పడింది. రాజ్యాంగ విహిత కర్తవ్యాలను నెరవేర్చడానికి అన్ని రాజ్యాంగ వ్యవస్థలు లోబడి ఉండాలని, సభాపతులు ఫిరాయింపుల ఫిర్యాదుల మీద నిర్ణయం తీసుకోవడానికి నిరవధికమైన గడువు ఉండ కూడదని తెలంగాణ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ కీలకమయిన తీర్పు ఇవ్వడానికి ముందు మునుపు సుప్రీంకోర్టు రెండు సందర్భాలలో చెప్పిన తీర్పులు నేపథ్యంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ప్రతిపక్ష సభ్యుల ఫిరాయింపు ఈ వ్యాజ్యానికి సందర్భం. ఈ తీర్పు చాలా కీలకమైనది. సభాపతికి ఉన్న ప్రత్యేక ప్రతిపత్తి, నియమాలలో ఉన్న కొంత అస్పష్టత కారణంగా ఫిరాయింపులకు ఏర్పడుతున్న సానుకూలతను తొలగించే న్యాయనిర్ణయం ఇది. ఫిరాయింపుల చట్టానికి ప్రాతిపదికలుగా ఉన్న రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువలను బలపరచే తీర్పు ఇది. అయితే, ఒక కీలకమైన ప్ర?శ్న! ఎవరికి కావాలి ఈ తీర్పు? ఫిరాయింపులకు శాశ్వతంగా నిరోధం ఏర్పడాలని ఎవరు కోరుకుంటున్నారు? ప్రజాస్వామ్యం మీద అంతటి ప్రేమ ఎవరికి వెల్లువెత్తుతున్నది? ప్రస్తుత కేసులో అయితే కాంగ్రెస్ పార్టీయే ముద్దాయి. ఈ కేసులో నిర్ణయం ఆ పార్టీకి వ్యతిరేకంగా వచ్చిందనే భావించాలి. పిటిషన్‌దారులు బీఆర్ఎస్‌కు చెందినవారు. ఆ పార్టీ ఈ వ్యాజ్యంలో బాధితురాలు. ప్రస్తుత తీర్పు ఆ పార్టీకి విజయం. ఈ రాజకీయ జయాపజయాలు, ఇప్పటికి, ఈ సందర్భానికి మాత్రమే పరిమితం. నిన్న లేవు. రేపు ఉండవు. తాము ఫిరాయింపులను ఆహ్వానించకుంటే, ప్రతిపక్షమే తమ నుంచి సభ్యులను లాగికొని, ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రమాదం ఉన్నదని కాంగ్రెస్ చెబుతుంది. తన ప్రభుత్వాన్ని, విధానాలను స్థిరపరచుకోవడానికి తనకు నాలుగు అదనపు సీట్లు దొరికితే బాగుంటుందని ఆ పార్టీ అనుకుంటుంది. కాంగ్రెస్ కారణాలతో తెలంగాణ సమాజానికి ఏమి నిమిత్తం? రాజ్యాంగ వ్యవస్థల దృష్టిలో ఆ కారణాలకేమి విలువ ఉంది? కాంగ్రెస్‌కు తెలంగాణ సమాజం 64 సీట్లే ఇచ్చింది. ఆ సీట్లతోనే తనకు అధికారమూ వచ్చింది. అది బొటాబొటి మెజారిటీ కదా అంటే, ప్రజలు అంతవరకే ప్రసాదించారు. బీఆర్ఎస్‌కు 38 సీట్లు ఇచ్చి ప్రతిపక్షంగా వ్యవహరించమన్నారు. ప్రతిపక్షబాధ్యత నిర్వహించవలసిన శాసనసభ్యులు అధికారపక్షానికి మారడం కానీ, అధికారపక్షం దాన్ని ప్రోత్సహించడం కానీ, ప్రజాస్వామ్యం రూల్‌బుక్‌లో లేవు. బీజేపీ తాను ఫిరాయింపులకు వ్యతిరేకమని, రాజీనామాలు చేసి రావాలని చెబుతుంది కానీ, సాంకేతికమైన నియమాలను పాటించి, సారాంశంలో పెద్ద అభ్యంతరం లేనట్టే వ్యవహరిస్తుంది. అనధికార పార్టీ సభ్యులుగా ఎందరినో చేర్చుకున్న ఉదంతాలున్నాయి. సభాపతుల సహకారం అధికారపార్టీలకు విశ్వాసపరీక్షల వంటి కీలకసమయాల్లో మాత్రమే అవసరం ఉండేది. గత రెండు దశాబ్దాలుగా, ఫిరాయింపుల నిర్వహణలో కూడా వారి చేదోడు కావలసివస్తోంది. ఫిరాయింపు ఫిర్యాదుల మీద కానీ, ఫిరాయింపు సభ్యుడి రాజీనామా మీద నిర్ణయం తీసుకోవడానికి గానీ ఇదమిత్థమైన గడువు అంటూ ఏదీ లేకపోవడం వల్ల, సభాకాలమంతా ఫిరాయింపుదారుడు సభ్యుడిగా కొనసాగే అవకాశం ఏర్పడుతున్నది. ఆ అవకాశాన్ని వినియోగించుకోని అధికారపార్టీ లేదు. ఇప్పుడు ఈ కేసులో కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ కూడా ఈ ఫిరాయింపు శాస్త్రంలో పిహెచ్‌డి చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు మీద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా, విలువల ఉద్ఘాటనలు చూస్తుంటే, 'ఔరా, కలికాలము!' అనిపిస్తుంది. వేదాలు, దెయ్యాలు వంటి పోలికలన్నీ పాతపడిపోయాయి కానీ, నైతికధనార్జన గురించి అదానీ, నిరాడంబరత గురించి అంబానీ మాట్లాడినట్టు ఉంటోంది.

## 17న ప్రజాపాలన దినోత్సవం

ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17న గణేశ్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, ఫైర్ సర్వీసులు డీజీ నాగి రెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

పార్టీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లోక్‌సభపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ మహిళపై జరిగిన అత్యాచార ఘటనను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి పనులకు పూనుకుంటు న్నారు. ఈ నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారతాయి. దేశ జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారని రాహుల్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్మీ అధికారులు మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణ పొందుతున్నారు. అధికారులు ఇద్దరూ మధ్యాహ్న సమయంలో మహిళా స్నేహితులతో కలిసి ఛోటీ జామ్‌లోని ఫైరిరగ్ రేంజ్‌కు వెళ్లారు. అయితే వారిని అకస్మాత్తుగా 8 మంది వ్యక్తులు పిస్టల్స్, కత్తులు, కర్రలతో చుట్టుముట్టారు. డబ్బు, నగలు, వస్తువులు దోచుకోవడానికి వచ్చిన దుండగులు ఇద్దరు ట్రైనీ అధికారులను దారుణంగా కొట్టారు. ఒక ఆఫీసర్‌ని, ఒక మహిళను బందీలుగా మార్చుకున్న దుండగులు.. మరో అధికారిని, ఒక మహిళను వదిలి పెట్టి రూ.10 లక్షలు తీసుకొచ్చి బందీలుగా ఉన్నవారిని విడిపించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వారి చెర నుంచి బయటపడ్డ ఆర్మీ అధికారి వేగంగా తన ఆర్మీ యూనిట్ వద్దకు వెళ్లి విషయాన్ని కమాండింగ్ అధికారికి చెప్పారు. అదే సమయంలో డయల్-100 ద్వారా పోలీసులకు కూడా సమాచారం అందించారు. దీంతో హుటా హుటిన పోలీసులు, సైనిక అధికారులు ఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. అయితే వాహనాలను ముందుగానే గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు నలుగురినీ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ఆర్మీ అధికారులకు గాయాలు అయ్యాయని వైద్యులు తెలిపారు. ఒక మహిళపై అత్యాచారం జరిగినట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయినట్టు బద్గొండ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ లోకేంద్ర సింగ్ హిరోర్ చెప్పారు.

## కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో మీరు చూస్తారు. రేపు కచ్చితంగా అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి తీరుతా' అని అన్నారు. దాడి ఘటనకు ముందు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅరికపూడి గాంధీపై మండిపడ్డారు. 'బ్రోకర్‌వి నువ్వా నేనా.. టీడీపీలో గెలిచి బాబును మోసం చేశావు.. బీఆర్ఎస్‌లో గెలిచి కేసీఆర్‌ను మోసం చేశావు' అని నిందించారు. 'మిస్టర్ గాంధీ గుర్తు పెట్టుకో.. సీఎం అవుతానని చెప్పుకున్న ఈటెలను బొంద పెట్టిన మగాణ్ణి నేను.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డను అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఎక్కడ నుంచో వచ్చి నాకు సవాల్ చేస్తే ఊరుకుంటానా?' అంటూ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేపు ఉదయం 11గంటలకు మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో గాంధీ ఇంటికి వెళతామని కౌశిక్ రెడ్డి తెలిపారు. జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అంతా రావాలని పిలుపునిస్తున్నానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అనుమతితో చెబుతున్నానన్నారు. 'నీకు నాకు ఏమైనా తగాదాలు ఉన్నాయా? నీకు నాకు ఏం పంచాయితీ? బీఆర్ఎస్ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లడానికి సిగ్గు అనిపించడం లేదా?' అని ప్రశ్నించారు. మగాడివి ఐతే రాజీనామా చేసి మళ్లీ గెలువాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అక్కడే మీ బలం, మా బలం ఏంటో తేల్చుకుందామన్నారు. అప్పుడు మొనగాడివి అని ఒప్పుకుంటానని కౌశిక్ రెడ్డి అన్నారు.

## ఏలేరు ఆధునికీకరణను జరగకపోవడం వల్లే ఇంతటి విపత్తు

వచ్చిన ప్రభు త్వాలు ఏలేరు ఆధునీకరణను విస్మరించాయని విమర్శించారు. జగన్ ఏలేరు ఆధునికరణను చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదు

డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజాపాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజా పాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునే వాళ్ళమని తెలిపారు.సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## లెఫ్ట్ ఉద్యమంలో చెరగని ముద్ర

చేరుకున్నారు.మతతత్వం,నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకున్నారు. రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికల తయారీకి ఆయన నాయకత్వం వహించారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం, 2004లో మొదటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారు. భారతీయ రాజకీయ, సామాజిక పరిస్థితులను ప్రజా ఉద్యమాలకు తాత్విక స్పష్టతతో తీర్చిదిద్దే రాజకీయ, సంస్థాగత బాధ్యతను నిర్వర్తించిన నాయకుడు ఏచూరి. ఆయన భార్య ప్రముఖ పాత్రికేయురాలు, రచయిత్రి సీమా చిస్తీ. బ్రిటన్‌లో యూనివర్సిటీ టీచర్‌గా పనిచేస్తున్న అఖిలా ఏచూరి, జర్నలిస్టు ఆశిష్ ఏచూరిల పిల్లలు. పెద్ద కుమారుడు ఆశిష్ ఏచూరి (35) కోవిడ్-19 సమస్యలతో 2021లో మృతి చెందారు. ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం మరియు బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న ఏచూరి లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్, వాట్ ఈజ్ హిందూ రాష్ట్ర, సోషలిజం ఇన్ ట్వంటీ-ఫస్ట్ సెంచరీ, కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం మరియు ఘృనా కీ రాజనీతి (హిందీ) వంటి పుస్తకాలను రచించారు. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు ఇచ్చేందుకు విజయవాడకు సినీ బృందం

వస్తే మరో ప్రాంతం సాయం చేసే విధంగా కుటుంబంలాగా పనిచేశారన్నారు. అందరినీ ప్రభావితం చేసి వాళ్ళని ఆదుకునే విధంగా జోలు పట్టి ఎన్టీఆర్ ప్రాంతాలన్నీ తిరిగేవాళ్లని గుర్తుచేశారు. వరద ముప్పుకు అందరూ స్పందించారన్నారు. షూటింగ్‌లో బిజీగా ఉన్నా సరే రాష్ట్రం కోసం తమ వంతు సాయం చేశారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు ఇవ్వడానికి విజయవాడ వచ్చామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రకటించి చేసి చాలా రోజులు అవుతుందన్నారు. కొంతమంది పేర్లు ఎత్తడం కూడా తనకు ఇష్టం లేదన్నారు. ఈ వరదని ప్రభుత్వం సృష్టించింది అని కొందరు వ్యక్తులు ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. వరద బాధితుల కోసం సాయం చేసిన వాళ్లందరికీ బాలయ్య ధన్యవాదాలు తెలిపారు. విపత్తుల సమయంలో కేంద్ర ప్రభుత్వం బాగా స్పందించిందని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. కాగా.. వరద బాధితులకు బాలయ్య, సిద్దు జొన్నలగడ్డ, విశ్వక్‌సేన తమ వంతు సాయం అందజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు వీరు విరాళం ఇచ్చారు. నందమూరి బాలకృష్ణ ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు విరాళం ప్రకటించగా.. సిద్ధు జొన్నలగడ్డ ఏపీకి రూ. 15 లక్షలు, తెలంగాణకు రూ. 15 లక్షలు.. విశ్వక్ సేన్ ఏపీకి రూ. 5 లక్షలు, తెలంగాణకు రూ. 5 లక్షలను విరాళంగా ప్రకటించారు.

## హైదరాబాద్ బ్రాండ్‌కు విఘాతం

పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. దమ్ముంటే కాస్కో అని ఒకరు అంటే.. తేల్చుకుందాం రా అని ఇంకొకరు అనడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈ మాటల తూటాలతో ఇద్దరి వ్యక్తుల మధ్య నెలకొన్న ఈ రచ్చ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవగా మారిపోయింది. అక్కడితో ఆగని ఇరువురూ.. ఒకరిపై ఒకరు తిట్టిపోసుకున్నారు. కౌశిక్ ఓ బ్రోకర్ అని.. దమ్ముంటే బయటికి రా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మరీ సవాల్ చేశారు గాంధీ. కట్టర్ తెలంగాణ బిడ్డనంటూ కౌశిక్ కౌంటరిచ్చారు. ఈ క్రమంలోనే కౌశిక్ ఇంటిపై కార్యకర్తలు, అనుచరులు టమోటాలు, గుడ్లతో దాడికి తెగబడ్డారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా ఇది కాస్త ఉద్రిక్తంగా మారింది. ఈ ఉద్రిక్తతల మధ్యే గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రంగంలోకి దిగారు. కౌశిక్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి హరీశ్ బయల్దేరి వెళ్లారు.' మీ చర్యల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోయింది. మా బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి దాడులు జరిగాయా? గాంధీపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. దాడిపై సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?. ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చే సందేశం ఏంటన్నారు. ఖమ్మంలో మాపై దాడి చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఉందా అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపైకి దాడికి వస్తున్నారని పోలీసులకు సమాచారం ఇచ్చాం. సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. మీ చర్యల వల్ల హైదరాబాద్‌కు పెట్టుబడులు రావట్లేదు ' అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు కన్నెర్రజేశారు. రెచ్చగొట్టే చర్యలకు ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సీతారాం ఏచూరి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామ సంతాపం

**-ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయాను..**
**-విలువలు, సిద్ధాంతాల కలబోతనే ఏచూరి రాజకీయ జీవితం - మాజీ ఎంపీ నామ**




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాను ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయానని నామ ఆవేదన వ్యక్తం చేశారు. 15వ లోక్ సభ సమయంలో తన గెలుపుకోసం మిత్రపక్షాలు చేసిన కృషిని, థర్డ్ ఫ్రంట్ లో ఏచూరి క్రియాశీలకంగా వ్యవహరించిన విషయాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయిందని, విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారాం ఏచూరి ఆదర్శప్రాయులన్నారు. భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా సీతారాం ఏచూరి గుర్తింపు పొందారని ఆయన విద్యార్జనలో కూడా అగ్రగామిగా నిలిచిన సీతారాం, ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో ఇంటర్ పూర్తి చేసిన ఆయన సీబీఎస్ఈ పరీక్షల్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని, సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయం లో అరెస్ట్ అయిన ఏచూరి, తన ప్రస్థానాన్ని మరింత పదిలపరిచి, ప్రజల పక్షాన నిలిచిన నాయకుడున్నారు. ఆయన పార్లమెంటులో ఎన్నో సమస్యలను ప్రజల కోసం చర్చించి, ప్రశ్నించిన మేటి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి ఆదర్శప్రాయులని తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం

**- అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం**
**- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**- కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన**
**- కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాలు, వినాయక మండపాల్లో పూజలు, సింగరేణి వర్క్ షాప్ సందర్శన**



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత%శీ%గా పర్యటించారు. తొలుత సుజాతనగర్ పరిధిలోని సింగ భూపాలెం చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా.. ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ..అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. గంగాదేవి గుప్ప లో వరదలకు గల్లంతయిన జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత పాల్వంచ, జగన్నాథపుర%శీ%లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని.. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు.

**వినాయక మండపాల్లో పూజలు..**

కొత్తగూడెం లోని హనుమాన్ బస్తీ లో వినాయక మండపానికి వెళ్లి ఎంపీ రఘురా%శీ% రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా పాల్వంచలోని గాంధీబొమ్మ సెంటర్, జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రాంతం, కాంట్రాక్టర్స్ కాలనీల్లో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ప్రజలంతా బాగుండాలని మొక్కుకున్నారు.

**సింగరేణి కార్మికులతో.. చెమ్మాస్ చేతబట్టి**

కొత్తగూడెం లోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ను ఖమ్మం ఎంపీ రామసహాయ%శీ% రఘురా%శీ% రెడ్డి గురువారం సందర్శించారు. ఈ స%శీ%దర్భంగా బొగ్గు తవ్వకమప్పుడు కార్మికుల మాదిరిగా హెడ్ ల్యాంప్ టోపీని ధరించి, చమ్మాస్ చేతబట్టి వారితో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని ప్రకటించారు.

డాక్టర్ విజయే%శీ%దర్ రావుకు నివాళి

కొత్తగూడెం లో ప్రముఖ ఆర్థో వైద్యులు విజయే%శీ%దర్ రావు మృతి చెందగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో.. కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, కొండా వెంకన్న, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, చీకోటి కార్తీక్, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



# మండల అధ్యక్షుడిని పరామర్శించిన ఆదిత్య రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** హైదరాబాదులో హస్తినాపురం, పైనారి హాస్పిటల్లో, చికిత్స పొందుతున్న పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్ ను గురువారం ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి పరామర్శించారు. అనంతరం డాక్టర్ల ద్వారా సి.పెంటన్న యాదవ్ గారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ, తహశీల్దార్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తీర్థాల మున్నేరు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను గురువారం ఏసీపీ తిరుపతిరెడ్డి, మండల తహశీల్దార్ పరిశీలించారు. కాగా గణేష్ విగ్రహ నిమజ్జనలు చేసే ప్రదేశాల వివరాలు, ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ నేత బోడా వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. గణేష్ విగ్రహ నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, ఆర్ఐ, మండల సిపిఐ నాయకులు భూక్యా సేవ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు భద్రాచారి, స్థానిక ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుభాని ఖాన్ ను సన్మానించిన జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాష్ నగర్ వంతెన పై మున్నేరు వరద ఉధృతతో ఉధృతలో చిక్కుకున్న తొమ్మిది మంది ప్రాణాలను కాపాడి కాపాడిన శుభాని ఖాన్ ను తమ ప్రాణానికి తెగించి పోతే తాను ఒక్కడే పోతా వస్తే 10 మంది వస్తాం అని ధైర్యం తో ప్రకాష్ నగర్ వంతెన పై మున్నేరు వరద ఉధృతలో చిక్కుకున్న 9 మంది ప్రాణాలు కాపాడిన జెసిబి డ్రైవర్ సుభాని ఖాన్ ను హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో సన్మానించి 25000/- చెక్ అందించినా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ , స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్, ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ ఖాలిదా పర్వీన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు



# పెద్దమందడి నూతన ఎస్సైని సన్మానించిన బిజెపి నాయకులు

**- శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరిస్తాం**
**- బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య**

**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ రెడ్డిని గురువారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఎస్సై యుగంధర్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.... మండలంలో శాంతిభద్రతలు కాపాడటంలో బిజెపి పార్టీ అన్ని రకాలుగా సహకరిస్తామని తెలిపారు. చట్టాల పరిరక్షణకు మీ వంతు సహకారం అందించాలని ఎస్సై యుగంధర్ రెడ్డి నాయకులను కోరారు. కొత్త కాపు శివారెడ్డి, ముప్పూరి చెన్నయ్య, యాదయ్య, రామ్ నరేష్, వెంకటేష్, వెంకటయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండలం లోని తీగారం గ్రామంలో ఇటీవల నాయి బ్రాహ్మణుడు ఉద్దేమారి ప్రభాకర్(45) గుండెపోటుతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయంగా 5000రూ అందజేసిన మండల నాయి బ్రాహ్మణుల సంఘం. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల శ్రీరాం, మండల అధ్యక్షుడు శ్రీరాముల నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ యోగేశ్వర్, సంఘం సభ్యులు కొత్వాల కుమార్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువుకట్ట పరిశీలన..పాల్వంచ మండలంలో పరామర్శ

**-కొనసాగుతున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన**



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఉదయం తోలుత సుజాతనగర్ పరిధిలోని చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా.. ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ..అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఇంకా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో పర్యటన కొనసాగుతోంది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కొప్పుల చంద్రశేఖర్, ఆళ్ళ మురళి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273




# ముంపు బాధిత విద్యార్థులకు యస్ బి ఐ టి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గత వారం ఖమ్మం ను ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు గా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశం తో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక సారథి నగర్ లో ని ప్రభుత్వ జూబ్లీ పుర పాఠశాల తో పాటు వేంకటేశ్వర నగర్ లోని పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు. తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గతవారం ముంపు ప్రాంతాలలో అన్నదానం నిర్వహించామని, తరగతులు మొదలవటంతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు అండగా పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.ఎ.జి.ధాత్రి తెలిపారు. తామ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట రామారావు మరియు ఏం. ఈ.ఓ. రాములు తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.జి.రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక పంపిణీకి ముందుకు వచ్చిన కళాశాల విద్యార్థులకు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలి

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గణేష్ నిమజ్జన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గణేష్ నిమజ్జనం, బందోబస్తు ఏర్పాట్లపై గురువారం పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా భక్తులు/సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, నిమజ్జనం ప్రాంతాలలో బారిగెట్లు, క్రేన్లు, గజఈతగాళ్లు, మత్యకారులు, లైఫ్ జాకెట్లు, పడవలను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిజమజ్జనాల సమయంలో మద్యం సేవించడం, సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యా త్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిజమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. వర్షాలు ఎక్కువగా ఉన్నందున నిమజ్జన కార్యక్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. . జిల్లా వ్యాప్తంగా సమారు 27 వేల గణేష్ విగ్రహాలు రిజిస్టర్ అయిన విగ్రహాలు వున్నాయని తెలిపారు. ఈరోజు వరకు 243 విగ్రహాలు నిమజ్జనం చేశారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు ఏసీపీ సంబారాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దాతృత్వం కలిగి ఉండాలి

## - వరద బాధితులకు సహాయం గా చంద్రబాబునాయుడుకు 1, 00,000 లక్ష రూపాయలు చెక్కు అందించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు





ఉండి, తెలంగాణ ముచ్చట్లు : పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఉండి మండలం వెలివర్రు గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు వరద బాధితులకు సహాయం గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు 1, 00,000 లక్ష రూపాయలు చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల వరదలు వల్ల సర్వం కోల్పోయారని వరద బాధితులను పరామర్శించడానికి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో, రాష్ట్ర మంత్రులతో కలసి వరద బాధిత ప్రాంతాలను సందర్శించినప్పుడు తమ హృదయం కదిలించిందని విజయవాడ ప్రాంతంలో పలు ప్రాంతాల్లో సందర్శించినప్పుడు సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వరద బాధితులు ఉన్నారని, కనీసం మంచినీళ్లు ఇస్తే బాగుండు అన్న పరిస్థితి చూశామని, వరదలను సమిష్టింగా కూటమి ప్రభుత్వం ఎదురుకొందని సుమారు అందరికీ కూడా మూడు పూటల ఆహారము మంచినీరు సాధ్యమైనంత వరకు అందించడం జరిగిందని, అలాగే వరద బాధితులకు సహాయం చేసేందుకు టెక్నాలజీని ఉపయోగించడం నేను దగ్గరుండి చూశానని, డ్రోన్ల ద్వారా మెడిసిన్, ఆహారము మంచినీటి ప్యాకెట్లు వంటివి సప్లై చేశారన్నారు. అంతేకాకుండా కేంద్రం నుంచి తీసుకొచ్చిన హెలికాప్టర్లో వరద బాధితులకు సహాయం అందించారని చంద్రబాబు నాయుడు ముందుచూపు ద్వారా ఎంతో నష్టం తప్పిందని, మరలా పూర్వైభవం విజయవాడకు వరద ప్రాంతాలకు తీసుకువచ్చే బాధ్యత నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారన్నారు. దానిలో భాగంగా తన వంతుగా 1, 00,000 లక్ష రూపాయలు వరద బాధితులకు సహాయం గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసి చెక్కు అందించినట్లు పొత్తూరి వెంకటేశ్వరరాజు (బోడ్డీ రాజు) తెలిపారు. ఈ సందర్భంగాగ్రామ పెద్దలు పొత్తూరు వెంకటేశ్వరాజును అభినందించారు.లక్ష రూపాయలు అందించడం ఆయన కున్నగొప్ప మనసునుచాటిందని,పోత్తూరు వెంకటేశ్వరరాజునుఆదర్శంగా తీసుకొని మరికొంతమంది వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు గ్రామస్తులు, గ్రామ పెద్దలు తెలిపారు.

# నిస్వార్థ ప్రజా సేవకురాలు తోట

## -ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ పుట్టినరోజు పురస్కరించుకొని పలుసేవా కార్యక్రమాలు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భీమవరం పట్టణంలోని బధిరల పాఠశాలలోని చెవిటి మూగ విద్యార్థిని విద్యార్థులకు పళ్ళు, తినుబండారాలు, దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం భీమవరం పాతబస్టాండ్ అన్నా క్యాంటీన్ వద్ద భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేసి పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ ఉన్నత కుటుంబాన్ని నుంచి వచ్చిన తోట సీతారామలక్ష్మి కులమతాలకు అతీతంగా నీతి నిజాయితీలతో నిస్వార్ధ ప్రజాసేవ పరురాలని సీతారామలక్ష్మి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ సీతారామలక్ష్మికీ అంది వచ్చిన అన్ని పదవులను సమర్ధవంతంగా నిర్వహించి టిడిపి అగ్ర నాయకురాలిగా ఎదిగారని వారి జన్మదిన పురస్కరించుకొని బదిరల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, పళ్ళు తినుబండారాలు పంపిణీ చేసిన అనంతరం టిడిపి కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు ఘంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో పట్టణంలోని మూడు అన్నా క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా ఆహార పదార్థాలు అందించడం అభినందనీయమన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్, మాట్లాడుతూ తోట సీతారామలక్ష్మి భీమవరం మున్సిపల్ చైర్ పర్సన్ గాను, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా, రాజ్యసభ సభ్యురాలుగా నర్సాపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలుగా భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలుగా నీతి నిజాయితీలతో సమర్ధవంతంగా పనిచేశారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పట్టణ అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ సీతారామలక్ష్మి ఎన్డీఏ కూటమి నాయకురాలుగా ఇటీవల జరిగిన ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృధ్విశంకర్, టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, గనిరెడ్డి త్రినాథ్, మెంటే గోపి, ఎద్దు యేసుపాదం, మైలాబత్తుల ఐసాక్ బాబు, పామర్తి వెంకటరామయ్య, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, మద్దుల రాము, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం, ఎండి షబీనా, గంధం రాధ, చెల్లబోయిన గోవింద్, నేదునూరి గంగాధర్ తిలక్, దొంగ వెంకటేశ్వరరావు, అంగర వెంకటేశ్వరరావు, కడలి వాసు,చింత కనకయ్య, వీరమల్లు వెంకటరమణ, బొల్లా రాంబాబు, పొట్రు రాంబాబు, బొక్క శ్రీనివాస్, అనపర్తి కృష్ణప్రసాద్, తుమ్మిడి సుబ్బారావు, వజ్జిపర్తి గురుమూర్తి, మాచవరపు ప్రసాద్, కోరిపల్లి శ్రీనివాస్, చోడిశెట్టి నారాయణస్వామి, పాల్గొన్నారు.




# జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

## తిరుపతి యూనివర్సిటీలో సెప్టెంబర్ నెలలో 13,14,15 తేదీల్లో

నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : భారతదేశ విద్యార్థిలో కానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి శక్తిగా ముందుకు నడిపించే రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో 2014 జులై 5వ తేదీ అనంత పురం జిల్లాలో యూనివర్సిటీ వేదికగా ఆవిర్భవించి నాటి నుంచి నేటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్య ఉపాధి అభివృద్ధి లక్ష్యంగా క్రియాశీలకమైన పాత్రను పోషించింది

1) వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి
2) ఉపాధితో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించుకుందాం
3) విశాఖ ఉక్కును సింగరేణి కాపాడుకుందాం
4) విభజన హామీల అమలుకు పోరాడుదాం

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శ ఆకుమల్ల శ్రీధర్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బోయ రాకేష్ %బాఖ% నాయకులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలు అడ్డుకోరా అధికారులారా.....!?




గుంటూరు, తెలంగాణ ముచ్చట్లు :గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కూతవేటు దూరంలో, గాంధీ పార్క్ ఎదురుగా అక్రమ నిర్మాణం... !? రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో నిర్మాణం కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని ప్రజా సంఘాలు హెచ్చరించినా పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు...!? కాంట్రాక్టర్కు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజల విజ్ఞప్తులను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ ఉన్నతాధికారులు... అర్ధరాత్రిళ్ళు స్లాబ్ వేసేందుకు రహస్యంగా సెంట్రింగ్ చెక్క ఏర్పాటు...!? భవిష్యత్తులో మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే ఆ నిర్మాణాలను కూల్చాల్సిన పరిస్థితి వస్తుందంటున్న నగరవాసులు !? ప్రజల సొమ్మును దుర్వినియోగం అయినా పర్వాలేదని మొండి పట్టుదలతో నిర్మాణాలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్న కార్పొరేషన్ ఉన్నతాధికారులు...!? సేవ్ పబ్లిక్ మనీ... సేవ్ గుంటూరు మున్సిపాలిటీ...!!

# విజేతలు సెయింట్ జోసెఫ్, డోన్ కేజీబీవీ స్కూలు జట్లు

## - ముగిసిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ లు పోటీలు




కర్నూల్, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల హ్యాండ్ బాల్ పోటీల్లో బాలుర విభాగంలో సెయింట్ జోసెఫ్ బాలికల విభాగంలో డోన్ కేజీబీవీ జట్లు విన్నర్స్ సంపాదించాయి. స్పోర్ట్స్ ప్రమోటర్ జి. శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలను పతకాలను అందజేసి అభినందించారు. బాలుర విభాగంలో సెయింట్ జోసెఫ్ స్కూలు మొదటి, గుల్యం జడ్పీ స్కూల్ ద్వితీయ స్థానాలు సంపాదించగా తృతీయ సంయుక్త విజేతలుగా ఆదర్శ విద్యా మందిర్, పంచలింగాల మాంటిసోరి జట్లు నిలిచాయి. బాలికల విభాగం విన్నర్స్ గా డోన్ కేజీబీవీ , పంచలింగాల మాంటిస్సోరి జట్లు రన్నర్సా నిలువగా తృతీయ సంయుక్త విజేతలుగా గోల్యం జడ్పీ స్కూల్, కంబాలపాడు ఏపీఎస్డబ్ల్యూఆర్ జట్లు గెలుపొందాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273
శుక్రవారం 13 -09- 2024


# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల,తెలంగాణ ముచ్చట్లు : ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారు లను ఆదేశించారు గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిపిఓ మంజుల వాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై ర్యాలీలు, మానవహారాలు, వర్క్ షాపులు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రారంభించి అన్ని ప్రదేశాలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయతీ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నీటి వనరుల ప్రాధాన్యాన్ని తెలియజేయడం, ప్రభుత్వ భవనాలు, సంస్మరణీయ స్థలాల సమీపాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. వ్యర్థాలు లేని భారతదేశాన్ని సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ అమలుపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాల సామాగ్రి కొనుగోలు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.

# విద్యా ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం ఏఐఎస్ఎఫ్

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యస్. షాబీర్ భాష





మంత్రాలయం,తెలంగాణ ముచ్చట్లు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం మండల నూతన కమిటీ సమావేశం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు, అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి , థామస్ లు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పరాయి వలసవాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ వారి ఆశయాల సాధన కోసం ఏర్పడినటువంటి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అన్నారు, మంత్రాలయం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి పేద పొడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు పెంపొందించాలి అన్నారు. అదేవిధంగా దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయిం చాలని గత కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నేరెత్తినట్టు వివరిస్తున్నారని తక్షణమే కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నేను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్ర మోడీ మాటలు ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఉద్యోగ ఉపాధి కల్పన ఊసులేదని అందుకే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ బిజెపి మతోన్మాద కాషాయకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేసి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పాతబడినటువంటి భవనాలకు నూతన భవనాలు నిర్మించి పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు.. జిల్లాలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గురుకుల కేజీబీవీ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతల పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడు గా, బి. తిరుమల ఉపాధ్యక్షులుగా, చంద్రశేఖర్, రాజు, వినోద్ కుమార్, నర్సప్ప, మండల ప్రధాన కార్యదర్శిగా, వి.అరుణాచారి సహాయ కార్యదర్శిలుగా, పురేంద్ర, బి.రామకృష్ణ,హరి, ఈ. వినోద్ కుమార్, కోశాధికారి గా, కె. వీరేష్ మహిళా కన్వీనర్ గా, బి. శిరీష కో కన్వీనర్స్ గా బి.జై. రమాదేవి, లక్ష్మి,మల్లిక, మహా,వీరితోపాటు 19 మంది కార్యవర్గ సభ్యులు, 21మంది సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరంఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాముడు వినోదు రాజు గోపాల్ నవీన్ శైలజ మైథిలి రేణుకతదితరులు పాల్గొన్నారు

# సిద్ధి బుద్ధి గణపతి గా స్వామి సాక్షాత్కారం

## -ఆరో రోజుకు చేరిన గణపతి నవరాత్రి మహోత్సవాలు

గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గుడివాడ మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు సిద్ధిబుద్ధి గణపతి అలంకరణతో భక్తులకు సాక్షాత్కరించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన గణపతి నవరాత్ర మహోత్సవాలను అంగరంగ వైభవం నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు గురువారానికి ఆరో రోజుకు చేరాయి. దేవస్థానం ఇవో పి ప్రసాద్, ధర్మకర్తల ఉత్సవ కమిటీ ఛైర్మన్ శాయన రాజేష్, సభ్యులు శలంకాయల లీలాకుమారి, లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, సుశీల, వీరమాచినేని శైలజ, బి. పోతు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

## మండల విద్యాశాఖాధికారికి ఘన సన్మానం




సింగరాయకొండ,తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీ కత్తి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులందరు మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారిని ఈ రోజు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసులు సేవలను కొనియాడుతూ వారి సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 2 ఆవుల శ్రీనివాసులు, జడ్. పి.హెచ్.ఎస్.పాకల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు అగ్గిబోయిన రాంబాబు,అంబటి బ్రహ్మయ్య,సుధాకర్ రెడ్డి,కొల్లూరి వెంకయ్య,పనపాకల శ్రీను, మాలేపాటి ప్రభాకర రెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసులు,బి.పూర్ణచంద్రరావు,శీలం ప్రసాదరావు జలకం ప్రభాకర్, పలువురు ఉపాధ్యాయులు, ఎం.ఆర్. సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## :ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





ప్రకాశం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం లో ఎక్కువ కేసులు డిస్పోజల్ అయ్యేలా కృషి చెయ్యాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూతగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటి కేసులు మరియు ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, కేసుల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని కక్షిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వివిధ సందర్భలలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండా పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించబడి ఉందని, కావున కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్పీ గారు తెలియజేసారు.

# ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు

## చిన్నతరహా పరిశ్రమలపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఏపీలో ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులను ప్రోత్సహించేలా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, ఆహారశుద్ధి పరిశ్రమలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలా లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఏడు క్లస్టర్లను పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతున్న బోట్ల కటింగ్ ఆపరేషన్



అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లను వెలికి తీసేందుకు అధికారులు గురువారం ముమ్మరంగా ప్రయత్ని స్తు న్నారు. సీలైన్ ఆఫ్ షో డైవింగ్ కంపెనీ ఆధ్వర్యంలో బోట్లను బయటకు తీసే ప్రక్రియ కొనసాగుతోంది. బెలూన్లు, అండర్ వాటర్ బ్రోకో కటింగ్ తో బోట్లను తీసే విధంగా ప్లాన్ చేశారు. ఇవాళ కొంత మేరకు బోట్ల ను నీటి నుంచి బయటకు తీయగలిగారు. బెలూన్లతో బోట్లను లిఫ్ట్ చేసే ప్రయ త్నాలు కొంత మంచి ఫలి తాలు ఇచ్చినట్లు అధికారు లు తెలిపారు. నిన్నటి వరకు నీళ్ల లోపల ఉన్న బోటు ఇవాళ కొంతవరకు కనిపిస్తోంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# ప్రజలకు చేరువగా రిజిస్ట్రేషన్ శాఖ

**- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు - కార్డ్ ప్రైమ్ 2.0 విధానం రద్దు. - సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు - సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దర్బార్ విధానానికి స్వస్తి**
**- మళ్లీ నాసిక్ స్టాంపులు**

అవంరావతి, తెలంగాణ ముచ్చట్లు : : గత ప్రభుత్వ హయాంలో రిజిస్ట్రేషన్ శాఖ తీసుకున్న నిర్ణయాలు వికటించడంతో కొత్త ప్రభుత్వం వాటిల్లో మార్పులు తీసుకువస్తోంది. రెండు నెలల వ్యవధిలో తీసుకున్న ఈ నిర్ణయాల పట్ల వివిధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఆ ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణమైంది. ప్రజల మనోభావాలకు ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం మొదటి మంత్రి వర్గ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసింది. ఆస్తుల వివాదాల పరిష్కారం న్యాయ వవస్థ నుంచి మినహాయించి ప్రభుత్వ అధికారికి అప్పగించే ఈ చట్టం పట్ల ప్రజలు ఆందోళన చెందారు. ప్రభుత్వ అధికారి పాలకుల ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉండటంతో తమ అస్తులకు భద్రత ఉండదనే భయం ప్రజల్లో ఏర్పడింది. ఆ భయమే గత ప్రభుత్వ ఓటమికి కారణమైంది. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించిన కూటమి ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసింది. ఆ తరువాత ప్రజలకు మరీ ఇబ్బంది కలిగించిన విధానం కార్డ్ ప్రైమ్ 2.0. రిజిస్ట్రేషన్ల కోసం ఈ విధానాన్ని గత సెప్టెంబరు 1 నుంచి అమలు చేస్తోంది. ఇక్కడ దరఖాస్తుదారులే స్వయంగా డాక్యుమెంటు రూపొందించుకోవాలి. రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి దరఖాస్తు చేసుకోవడానికి లాగిన్ కావాలి. అందులో ఏ రకమైన డీడ్ రాయించుకోవాల్సి ఉంటుందో, దానికి సంబంధించిన ఫార్మాట్‌ను ఎంపిక చేసుకొని, ఆ వివరాలు నమోదు చేసి, దానిని సబ్ రిజిస్ట్రార్‌కు లింకు రూపంలో పంపించాలి. సబ్ రిజిస్ట్రార్ దానిని పరిశీలించిన తరువాత ఏవైనా సవరించాల్సి ఉంటే తిరిగి దరఖాస్తుదారుడికి మెయిల్ ద్వారా లింక్ పంపుతారు. వాటిని కూడా సరిచేసి లింక్ ద్వారానే మళ్లీ సబ్ రిజిస్ట్రార్‌కు పంపితే దానిని ఆయన ఓకే చేసిన తరువాత, పార్టీలు వేలిముద్ర వేస్తే సరిపోతుంది. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయానికి వెళ్లి వేలిముద్ర వేయొచ్చు. సంతకాలతో సంబంధం ఉండదు. ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంటును పీడీఎఫ్ రూపంలో దరఖాస్తుదారుడి మెయిల్‌కు పంపిస్తారు.

**ప్రజల సెంటిమెంట్ కు భిన్నంగా కొత్త విధానం :** ఈ విధానంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లతో కూడిన డాక్యుమెంట్లు ఉండవు. అయితే ప్రజలు డాక్యుమెంట్లు మాన్యువల్ స్టాంపు పేపర్ల మీద ఉండాలని కోరుకుంటున్నారు. అలాగే డాక్యుమెంటు రైటర్ ద్వారా రూపొందించే డాక్యుమెంటులో ఆస్తి తమకు ఎలా వచ్చిందన్న స్వభావం సమగ్రంగా ఉంటుంది. అయితే కొత్త విధానంలో డాక్యుమెంటులో అమ్మిన వ్యక్తి, కొన్నవ్యక్తి వివరాలు, విస్తీర్ణం, సర్వే నెంబరు, హద్దులు వంటివి మాత్రమే ఉంటాయి. స్వభావం, ఆస్తి మూలాలకు సంబంధించిన వివరాలు లేకపోవడంతో ప్రజలు నూతన విధానంపై విముఖత వ్యక్తం చేశారు. ఆస్తికి సంబంధించిన డాక్యుమెంటును రిజిస్ట్రేషన్ శాఖ దరఖాస్తుదారులకు పీడీఎఫ్ రూపంలో పంపుతున్నారు. దానిని ఎన్ని కాపీలైనా ప్రింట్ చేసుకోవచ్చు. ఇలా తీసుకొన్న కాపీలను వేర్వేరు వ్యక్తులకు విక్రయించి మోసాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని ఈ విధానాన్ని వ్యతిరేకించిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, డాక్యుమెంట్ రైటర్లు ప్రచారం చేశారు. దీనితో అనేక మంది కొనుగోలుదారులు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లు ఉండని కారణంగా రిజిస్ట్రేషన్లు వాయిదా వేసుకున్నారు. తమ వ్యతిరేకతను గత ఎన్నికలో ఓటు రూపంలో చూపించారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ 2.0 విధానాన్ని రద్దు చేసింది. కొనుగోలుదారులకు ఈ స్టాంపింగ్ విధానంలో రూపొందిచిన డాక్యుమెంట్లు ఇస్తోంది.

**ఈ స్టాంపుల పట్ల కూడా వ్యతిరేకత :**

రిజిస్ట్రేషన్ల వ్యవహారాలకు సంబంధించి... నాన్ జ్యుడీషియల్ స్టాంప్‌ల కొరత, నకిలీ స్టాంప్‌ల విక్రయం, ట్యాంపరింగ్... వంటి సమస్యలు అధికంగా ఉండటంతో గత ఏడాది ఏప్రిల్ 21న ఈ-స్టాంపింగ్ విధానాన్ని వైసీపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది.. నాన్ జ్యుడిషియల్ స్టాంపు పేపర్ల కన్నా, వీటి వల్ల ఎక్కువ లాభాలు ఉన్నాయని అప్పటి ప్రభుత్వం చెప్పింది. అయితే ఈ స్టాంపుల డిజైన్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అయింది. అవి పలచగా ఉన్నాయని, ఎక్కువ కాలం నిలవవనే అభిప్రాయం వ్యక్తం అయింది. వీటిన్నంటి కంటే నాన్ నాన్ జ్యుడీషియల్ స్టాంపు ఎన్నో సంవత్సరాల నుంచి కొనసాగుతుంది. ఆ డాక్యుమెంట్లను ప్రజలు ఎక్కువగా ఆదరించారు. ఈ స్టాంపుల విధానం అమలులోకి వచ్చినా, ప్రజలు నాన్ జ్యుడీషియల్ స్టాంపుల పట్లనే ఎక్కువ ఆసక్తిని కనపరిచ%ా

# వరద బాధితుల సహాయార్థం మెప్మా మహిళాలు రూ 11,02,450/- విరాళం ఇవ్వడం అభినందనీయం

**-ఎమ్మెల్యే జనార్దన్**





కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా పరిధిలోని మెప్మా మహిళలు పది రూపాయలు నుండి స్వచ్ఛందంగా వారికి తోచినంత విరాళం అందచేయుటకు ముందుకు రావడం అభినందనీయం అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల. జనార్దన్ పేర్కొన్నారు. ఈ నిధులు సభ్యులు నుండి ఎస్ హెచ్ జిలు, స్లం సమాఖ్యలుకు, అక్కడ నుండి పట్టణ సమాఖ్యలకు జమ చేసిన మొత్తం విరాళం రూ 11,02,450/- ముఖ్య మంత్రి గారి రిలీఫ్ ఫండ్ కు గౌరవ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల. జనార్దన్ చేతులు మీదగా పంపడం జరిగిందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ. రవికుమార్ తెలిపారు. ఒంగోలు - 6,40,000/- మార్కాపురం - 1,50,000/- కనిగిరి - 1,02,000, చీమకుర్తి - 92,150/-, గిద్దలూరు - 68,300/-, దర్శి - 50,000/-, మొత్తం - 11,02,450/-రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ ద్వారా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ కు జమ చేయడమైనది. ఈ కార్యక్రమం లో ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ. సుజాత, అంబటి. ప్రసాద్, శాండిల్, మాల్యాద్రి పలువురు కార్పొరేటర్స్, మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, సీ. అకౌంటెంట్ దుర్గా భవాని, సీ.స డేవిడ్ వినీల్, సిటీ మిషన్ మేనేజర్ డి. చిన కొండయ్య, సీఓ లు రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, మరియమ్మ, రవీందర్, సుబ్బారావు, మాధవీ, సుజారాణి మరియు మైమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ హెల్ప్ గ్రూపు పథకానికి ప్రారంభం

ములుగు, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలనుమంజూరు చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్, కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్, జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్‌లను ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలన్నారు.

# ఘనంగా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వాడరేవు గణేష్ జయంతి

**-అన్నా క్యాంటీన్ వద్ద ఉచితంగా టోకెన్లు పంపిణీ**



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గుడివాడ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ వాడరేవు గణేష్ జయంతి కార్యక్రమాలను కుటుంబ సభ్యులు మరియు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ వద్ద ఉచితంగా టోకెన్లు పంపిణీ చేశారు. ముందుగా మాజీ కౌన్సిలర్ గోకర కొండ బలరాం, టిడిపి జనసేన మరియు చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు గణేష్ జయంతి కట్ చేశారు. చిరంజీవి అభిమాన సంఘాల అధ్యక్షుడిగా పదిమందికి మేలు చేసేలా వాడరేవు గణేష్ చేసిన సేవా కార్యక్రమాలు ఎనలేనివని బలరాం కొనియాడారు. గణేష్ భౌతికంగా మా మధ్య లేకపోయినా....మా మనసుల్లో ఎన్నటికీ నిలిచే ఉంటారని చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ వద్ద 350 టికెట్లను గణేష్ కుటుంబ సభ్యులు మరియు మిత్రులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోన కేశవ, వాడరేవు రఘు,టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చిరంజీవి యువత అధ్యక్షుడు ఎంఎంకె, మాజీ కౌన్సిలర్ సానా భవిష్యత్వరావు, సింహాద్రి రాంబాబు, కొండారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ పార్టీలో తీవ్ర విషాదం

**- సిపిఐ (ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత**



ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : కమ్యూని స్టు పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరి చికిత్స తీసుకున్నారు. గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కేవలం కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లోనే కాకుండా.. దేశ రాజకీయాల్లో విషాదం నెలకొంది

**ప్రస్థానం ఇలా!**

.సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరాత్తో కలిసి జేఎన్ యూను వామపక్ష కోటగా మార్చారు. 1969 నాటి తెలంగాణ ఉద్యమంతో ఏచూరి పోరాటం ఢిల్లీకి చేరింది. 1992లో పార్టీ పొలిట్ బ్యూర్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలోనే కొనసాగారు.

# తెలుగువారిలో ఏచూరిది ప్రత్యేక స్థానం

**- ఏచూరి పోరాటాలు స్ఫూర్తిమంతం: సీఎం రేవంత్ రెడ్డి**
**- భౌతిక దేహం ఎయిమ్స్ పరిశోధనలకు అప్పగింత**

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయి రాజకీయాల్లోకి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనదని సీఎం అభిప్రాయపడ్డారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి, సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి.. విద్యార్థి నాయకుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, సీపీఎం ప్రధాన కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటన్నారు. ఏచూరి మరణంతో శోకతప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. దేశ రాజకీయాల్లో ఒక స్థితప్రజ్ఞుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి కోరిక మేరకు ఆయన భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు అప్పగించనున్నట్లు వెల్లడించారు. దీంతో ఆయన అంత్యక్రియలకు ఆస్కారం లేదు. ఏచూరి తన భౌతిక కాయాన్ని పరిశోధనల కోసం దానం చేశారు.

# సిఎం చంద్రబాబుతో కేంద్రబృందం భేటీ

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఏపీలో వరద నష్టం అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందం సచివాలయానికి చేరుకుని సీఎం చంద్రబాబుతో భేటీ అయింది. రెండ్రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది.

# సినిమా న్యూస్



## నెపోటిజంపై రకుల్ సంచలన వ్యాఖ్యలు




సౌత్‌లో అగ్ర కథానాయికగా కొనసాగిన రకుల్ ప్రీత్ సింగ్ ఇటీవల తన ప్రియుడు జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హిందీ సినిమాల్లో మాత్రమే అవకాశాలొస్తున్నాయి. అయితే తాను ఉత్తరాది పరిశ్రమలో బంధుప్రీతి గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. నెపోటిజం కారణంగా తాను సినిమా అవకాశాలను కోల్పోయానని వెల్లడించింది. ఆర్మీ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ స్వయం కృషితో సినిమాల్లోకి రావడం తెలిసిందే. హిందీ సినీ రంగ ప్రవేశానికి ముందు దక్షిణాదిలో చాలా సినిమాలు చేసింది. రకుల్ ఇప్పటికీ రెండు పరిశ్రమలలో పనిని బ్యాలెన్స్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవల కమల్ హాసన్ %-%భారతీయుడు 2 (ఇండియన్ 2)లో కనిపించింది. తదుపరి భారతీయుడు 3లోను కనిపించనుంది.తాజాగా రణ్‌వీర్ అల్లాబాడియాతో పాడ్ కాస్ట్ లో రకుల్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తాను నెపోటిజం కారణంగా కొన్ని చిత్రాల్లో అవకాశాల్ని కోల్పోయాను అని తెలిపింది. కానీ నేను కూర్చుని బాధపడే వ్యక్తిని కాదు. రియాలిటీని నమ్ముతాను. బహుశా ఆ సినిమాలు నావి కాకపోవచ్చు.. కానీ ఇంకా అవకాశాలుంటాయని నమ్మాను.. అని వెల్లడించింది. చేదును పట్టించుకోకు! సైన్యంలో పని చేసిన తన తండ్రి ఉద్బోధ ఇది. రకుల్ దీనిని తూ.చ తప్పక పాటిస్తుంది. నియంత్రణ కోల్పోకుండా ఇది పని చేసింది. నిజానికి నేను సైన్యంలోకి వెళ్లవలసి వచ్చింది.. ఆ సమయంలో మా నాన్న తన అనుభవాన్ని నాతో షేర్ చేసారు! అని కూడా తెలిపింది. బంధుప్రీతి గురించి పెద్దగా ఆలోచించను. ఒక వైద్యుడు లేకపోతే మరొకరు...అలాగే ఒకరి స్థానంలో ఒక స్టార్ కిడ్‌కి సులభంగా యాక్సెస్ లభిస్తే దాని కోసం కష్టపడిన వారి తల్లిదండ్రులకు ఆ క్రెడిట్ దక్కుతుంది!

## కీర్తి సురేష్ మూవీ.. ఈసారి ఏం జరుగుతుందో?



స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. గత ఏడాది తెలుగులో దసరాతో వచ్చి మంచి హిట్ అందుకున్న అమ్మడు.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి భోళాశంకర్ లో కనిపించింది. ఇప్పటి వరకు మరో టాలీవుడ్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ప్రస్తుతం తమిళంలో కన్నివీడి, రివాల్వర్ రీటా సినిమాల్లో నటిస్తోంది. త్వరలో బాలీవుడ్ లోకి బేబీ జాన్ మూవీతో ఎంట్రీ ఇవ్వనుంది కీర్తి. రీసెంట్ గా పొలిటికల్ కామెడీ మూవీ రఘు తాతతో కీర్తి సురేష్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ రైటర్ సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఆగస్టు 15వ తేదీన థియేటర్లలో విడుదలైంది. కేజీఎఫ్ ఫేమ్ హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన రఘుతాత మూవీ.. మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి వచ్చేయనుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. అయితే రఘు తాత మూవీలో కీర్తి సురేష్ యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా.. సినిమా మాత్రం అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. చెప్పాల్సిన పాయింట్ ను డైరెక్టర్ సరిగ్గా ప్రజెంట్ చేయకపోవడంతో హిట్ స్టేటస్ అందుకోలేకపోయింది. దీంతో మూవీ రిలీజ్ అయ్యాక.. ఎక్కడా ఎలాంటి టాక్ వినిపించలేదు. ఎప్పుడు థియేట్రికల్ రన్ కంప్లీట్ అయిందో కూడా తెలియదు. మూవీ రిలీజ్ కు ముందు కూడా బజ్ క్రియేట్ అవ్వలేదు. కేజీఎఫ్, కాంతార వంటి బ్లాక్ బస్టర్ హిట్లను రూపొందించిన హొంబలే ఫిల్మ్స్.. రఘు తాత నిర్మించడంతో సినిమాపై కొందరు మూవీ లవర్స్ మాత్రం అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా వాటిని అందుకోలేకపోయింది. మూవీ విషయంలో ట్రోల్స్, కామెంట్స్ రావడం పక్కన పెడితే.. రఘు తాత సినిమాను ఆడియన్స్ పూర్తిగా రిజెక్ట్ చేసేశారు. దీంతో మంచి టాలెంట్ ఉన్న కీర్తికి ఇది బాధపెట్టే విషయమే. అలా కీర్తి సురేష్ ఖాతాలోకి ఫ్లాప్ చేరింది. అయితే ఇప్పుడు ఓటీటీలోకి రఘు తాత మూవీ రాబోతోంది. థియేటర్లలో నిరాశపరిచిన పలు సినిమాలు.. ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటూ ఉంటాయి. మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అయిన రఘు తాత సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఓటీటీ లవర్స్ కు అందుబాటులోకి రానుంది. మరి ఈ సినిమా.. ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో తెలియాలంటే వేచి చూడాలి.

## జాన్వీకి డబ్బింగ్.. అనసూయ ఏమందంటే?





బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో తారక్ అంటే చాలా ఇష్టమని అనేకసార్లు చెప్పిన అమ్మడు.. ఇప్పుడు ఫేవరెట్ హీరో మూవీతోనే అడుగుపెడుతోంది. కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఆ సినిమాలో తంగం పాత్రలో అచ్చ పల్లెటూరి అమ్మాయిలా కనిపించనుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ఆమె లుక్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే మేకర్స్ రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తెలుగు ట్రైలర్ వచ్చాక.. అంతా జాన్వీ కోసమే మాట్లాడుకుంటున్నారు. తెలుగు పూర్తిగా రాని ఆమె.. డైలాగ్స్ ఎలా చెప్పిందని అనుకున్నారు. కానీ జాన్వీకి తెలుగు స్టార్ యాంకర్, నటి అనసూయ డబ్బింగ్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన నెటిజన్లు.. సోషల్ మీడియాలో ఫుల్ పోస్టులు పెడుతున్నారు. నేచురల్ గా బాగా సింక్ అయిందని అంటున్నారు. దీనిపై అనసూయ లేదా మేకర్స్ ఇప్పటి వరకు అఫీషియల్ గా చెప్పకపోయినా.. మూవీ లవర్స్ మాత్రం ఆమెనే డబ్బింగ్ చెప్పిందని ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో అనసూయ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. “నొప్పించే లేదా పాజిటివ్ గా తీసుకున్న విషయాన్ని పక్కన పెట్టండి. నేను దానిని ఫన్నీగా భావిస్తున్నా. వారు ఆలోచించినదే.. అనుకున్నదే నిజమని అసలు కొందరు ఎలా భావిస్తారు” అని అడిగింది. “అసలు నిజంతో పని వద్దు వాళ్లకు.. మళ్లీ దానిపై చర్చలు, ఒపినీయన్లు, అసలు నిజమేంటో అక్కర్లేదు.. మన సినిమాలు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవుతున్న తీరును అభినందిద్దాం.. క్రాఫ్ట్, ఆర్ట్, హార్డ్ వర్క్ ను అభినందిద్దాం.. నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ లెవల్ లో గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు ఇండస్ట్రీ సాధించిన విజయాలను చూసి గర్విద్దాం” అని అనసూయ పోస్ట్ పెట్టింది. కానీ జాన్వీకి డబ్బింగ్ ఇచ్చిందో లేదో మాత్రం చెప్పలేదు. అయితే గతంలో వేదం మూవీకి గాను హీరోయిన్ దీక్షా సేథ్ కు డబ్బింగ్ చెప్పింది అనసూయ. మళ్లీ ఇప్పుడు దేవర సినిమా కోసం తన టాలెంట్ చూపించిందని నెటిజన్లు చెబుతున్నారు. కానీ అనసూయ ట్వీట్ మాత్రం వేరేలా ఉంది. అనుకున్నదే నిజమని ఎలా అనుకుంటారని క్వశ్చన్ చేసింది. మొత్తానికి అమ్మడు.. జాన్వీ కపూర్ కు అసలు డబ్బింగ్ చెప్పిందో లేదో క్లారిటీ రావడం లేదు. ఆమె కూడా క్లియర్ గా పోస్ట్ లో చెప్పలేదు.



## మీనాక్షి చౌదరి.. గ్లామరస్ లుక్ లో నువ్వే నెంబర్ వన్

అందం, అభినయం కలబోసిన నటి మీనాక్షి చౌదరి, టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు సాధించుకుంటోంది. ఫ్యాషన్ ఫోటోషూట్లలో కుర్రకారును కట్టిపడేస్తున్న ఈ సుందరి, ఇటీవల వైట్ అవుట్‌ఫిట్‌లో ఉన్న ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. సింపుల్ స్టైల్‌లోనే మీనాక్షి కనిపించినా, ఆమె లుక్ ని చూసిన ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ ఫోటోలకు సోషల్ మీడియాలో భారీ స్పందన వచ్చింది. మోడల్‌గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన మీనాక్షి, ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ బిజీగా సినిమాలు చేస్తోంది. “ఇచ్చట వాహనములు నిలుపరాదు” తో తెరంగేట్రం చేసిన ఆమె, “ఖిలాడి”, “హిట్ 2” వంటి చిత్రాల్లో నటించి, తన ప్రతిభను చూపించింది. రాబోయే రోజుల్లో క్రేజీ సినిమాల్లో కనిపించనుంది.టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లో కూడా మీనాక్షి బిజీ కావాలని అనుకుంటోంది. ఇటీవల “విజయ్ సినిమాలో స్పెషల్ పాత్రలో ఈ బ్యూటీ, కోలీవుడ్‌లోను అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ ఆ సినిమా అంతగా సక్సెస్ కాలేదు. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా కూడా అమ్మడి క్రేజ్ మాత్రం మాములుగా లేదు. ఇక రీసెంట్ షేర్ చేసిన ఫోటోలకు లక్షల సంఖ్యలో లైకులు, కామెంట్లు రావడం గమనార్హం. మీనాక్షి లుక్ పై పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అలాగే బ్యూటీఫుల్ క్వీన్ అంటూ కొనియాడుతున్నారు. ఈ లుక్‌లో ఆమె ప్రొఫెషనల్ మోడల్ ఫీల్ ఇస్తూ అభిమానులను ఆకట్టుకుంది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in